# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం
05.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## పదో తరగతి హాల్ టికెట్లు విడుదల




**హైదరాబాద్, మార్చి 4 :** పదో తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల విభాగం బుధవారం విడుదల చేసింది. ఈ హాల్ టికెట్లను అన్ని పాఠశాలలకు పంపామని, అధికారిక వెబ్‌సైట్ www. bse.telangana.gov.in నుంచి కూడా విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈసారి విద్యార్థుల సౌకర్యార్థం వాట్సాప్ సేవలు కూడా అందుబాటులో ఉంచామని, 8096958096 వాట్సాప్ నంబరుపై సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14న ప్రారంభమై ఏప్రిల్16న ముగియనున్నాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. 5,28,239 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

# రాజ్యసభకు వేం

### తెలంగాణ నుంచి మరో అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ



- నేడు నామినేషన్ల దాఖలు
- రేవంత్ మార్క్ రాజకీయం
- వలసనేతలకే మరో పట్టం



**హైదరాబాద్, మార్చి 04:** తెలంగాణ నుంచి రాజ్యసభకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేంద్ రెడ్డిని ఎంపిక చేశారు. ఇప్పటికే మరో అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. ఒకరు బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్. సురేశ్ రెడ్డి, మరొకరు కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ. అయితే అభిషేక్ మను సింఘ్వీకి మరోసారి పెద్దల సభకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది. కాగా వీరిద్దరు నేడు (గురువారం) నామినేషన్ వేసే అవకాశం ఉంది. అభిషేక్ మను సింఘ్వీకి ఎంపీ సీటు కేటాయించడంతో.. మరో ఎంపీ స్థానాన్ని ఎవరికి కేటాయించాలనే అంశంపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చ జరిగింది. ఈ సీటు కోసం దాదాపు 16 మంది పోటీ పడ్డారు. వారిలో సీనియర్లే కాదు సూపర్ సీనియర్లు సైతం ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి ఎంపికపై పార్టీ అగ్రనాయకత్వంతో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం న్యూఢిల్లీలో చర్చించారు.అయితే వలస నేతలకే కాంగ్రెస్‌లో అవకాశాలు దక్కుతున్నా యని.. కాంగ్రెస్‌లో మోసిన జెండాలు దింపనోళ్లకి అన్యాయమే జరు గుతోందనే విమర్శలు న్నాయి.మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్న వాళ్ళకన్నా పార్టీలు ఫిరా యించి వచ్చిన వాళ్ళకే పదవులు దక్కుతున్నాయని కాంగ్రెస్ వాదులు రగిలిపోతున్నారు.ఈ వాదం మరింత ముదిరేలా వేం నరేందర్‌కి రాజ్యసభ సీటు కేటాయించారు. ఈ ఎంపిక హస్తం పార్టీలో ఏం ముసలం పుట్టిస్తుందో చూడాలి.

## ఏప్రిల్ 2న గ్రామ సభలు

### ఆరోగ్యం, విద్య, సంక్షేమం, భద్రత, పథకాలపై నివేదన

### 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మార్గదర్శకాలు జారీ




**హైదరాబాద్, మార్చి 4 :** ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించాలని ప్రభుత్వం అన్ని శాఖలను ఆదేశించింది. ఈ సభల నిర్వహణ విధానాన్ని, ప్రజలకు వివరించాల్సిన అంశాలపై వివరాలు వెల్లడించింది. 99 రోజులపాటు సాగే ఈ కార్యక్రమాన్ని ప్రభావవంతంగా నిర్వహించాలని అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులు, జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఇందులో భాగంగా 10 అంశాల (థీమ్)కు నోడల్ శాఖలను ప్రకటించి, నోడల్ అధికారులను నియమించింది. ఈ కార్యక్రమ మార్గదర్శకాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు బుధవారం జారీ చేశారు. జిల్లా కలెక్టర్లతో సీఎస్ బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు.

## అలెన్ బౌండరీల సునామీ

### కొట్టుకుపోయిన దక్షిణాఫ్రికా

### చరిత్రాత్మక విజయంతో ఫైనల్లో న్యూజిలాండ్



లీగ్ ఆసాంతం అదరగొట్టి.. ఆఖర్లో తడబడిన దక్షిణాఫ్రికా భారీ మూల్యం చెల్లించుకుంది. సూపర్ 8లో భారత్, వెస్టిండీస్, జింబాబ్వేపై భారీ తేడాతో గెలిచిన.. సఫారీలను న్యూజిలాండ్ చిత్తు చిత్తుగా ఓడించింది. ఓపెనర్ ఫిన్ అలెన్(100 నాటౌట్) బౌండరీల సునామీలో ప్రొటీస్ జట్టు కొట్టుకుపోయింది. 170 పరుగుల లక్ష్య ఛేదనలో అలెన్ చిరస్మరణీయ సెంచరీతో చెలరేగగా.. పొట్టి ప్రపంచకప్‌లో తొలిసారి దక్షిణాఫ్రికాపై విజయంతో చరిత్ర లిఖించింది కివీస్. విన్నింగ్ షాట్‌తో అలెన్ శతకం పూర్తి చేసుకోగా 9 వికెట్ల విజయంతో దర్జాగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది బ్లాక్‌క్యాప్స్.

## ఐపీఎస్‌ల సంఖ్యను 105కు పెంచండి

### వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

### మావోయిస్టుల అంశంపై నివేదిక అందజేసిన ముఖ్యమంత్రి






**న్యూఢిల్లీ మార్చి 4 :** తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాలను అరికట్టడం, శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్, పెరుగుతున్న జనాభా, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు నేపథ్యంలో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్ అధికారులు అవసరమని వివరించారు. బుధవారం ఢిల్లీలో అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ ఐజీపీ బి.సుమతి సుమారు గంటన్నర పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక భద్రతా అంశాలు, పోలీస్ విభాగం బలోపేతం, మావోయిస్టుల అంశంపై చర్చించారు.ప్రస్తుతం తెలంగాణలో 83 ఐపీఎస్ అధికారులు ఉన్నారని.. వారి సంఖ్యను 105కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో మావోయిస్టుల అంశం, ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలు, దక్కిన ఫలితాలు, మావోయిస్టుల లొంగుబాటు, పునరావాసం తదితర అంశాలపైనా అమిత్ షాకు రేవంత్‌రెడ్డి నివేదికను అందజేశారు.తెలంగాణ నుంచి మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నది కేవలం 11 మందేనని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు వివరించారు.

# జాతీయ రాజకీయంలోకి నితీష్?

**బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయా..? తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు.**

### సీఎం పదవికి రాజీనామా?

- బిహార్ రాజకీయాల్లో కీలక మలుపు?
- రాజ్యసభకు సీఎం నితీష్‌కుమార్?
- నేడు నామినేషన్ దాఖలు?
- రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం



12లో..

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

**పాములపర్తిలో కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి**

**మార్కుక్ : వాస్తవం**



మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు కొనమైన రజితసదుల్లా దంపతుల ఇంటి నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ మాజీ సర్పంచ్, సీని యర్ నాయకులు పాములపర్తి తిర్మల్ రెడ్డి ముఖ్య అతి థిగా హాజరై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనక య్య గౌడ్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనుల ను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ,ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చేం దు కు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్ర తి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యమన్నా రు.ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ మార్గద ర్శకాల మేరకు నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయా లని సూచించారు.ఇందిరమ్మ కమిటీ సభ్యులు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు అవసరమైన స హకారం సలహాలు అందించాలని సూచించారు.ఈ కా ర్యక్రమంలో నాయకులు చెకలి మలేష్, ఒగ్గు లస్మయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్ష్మణ్, దేగల స్వామి, ఇత ర లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దైవ కార్యక్రమాలతోనే మానసిక ప్రశాంతత

**మండల బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య**

**పాములపర్తిలో కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు**

**మార్కుక్ : వాస్తవం**



దైవ కార్యక్రమాల ద్వారా మనసుకు ప్రశాంతత చేకూరు తుందని మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అ ధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ పేర్కొన్నారు.మం డల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గ్రామ ముదిరా జ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కనకదు ర్గమ్మ దేవాలయంలో ప్రతి నెల నిర్వహించే పూజా కార్య క్రమాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా మ్యాకల చంద్రకళ--కనకయ్య దంపతులతో పాటు మ్యాకల కుటుంబ స భ్యులు అర్చనలు,నైవేద్యాలు సమర్పించి,అమ్మవారికి ప్ర త్యేక అభిషేకాలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ సాగిన ఈ పూజా కార్యక్రమం భక్తి వాతావరణాన్ని అలు ముకుంది.ఈ సందర్భంగా మ్యాకల కనకయ్య ముదిరా జ్ మాట్లాడుతూ,భక్తితో దైవాన్ని ఆరాధించడం ద్వారా ఆధ్యాత్మిక శక్తి పెరిగి కుటుంబాల్లో ఐక్యత,సౌఖ్యం నెల కొంటాయని తెలిపారు. కనకదుర్గమ్మ అమ్మవారిని శర ణు కోరితే సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్య క్తం చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్, బీ ఆర్ఎస్ నాయకులు బాలకిషన్,మ్యాకల కుటుంబ సభ్యు లు శేర్దయ్య,రాజయ్య,శ్రీనివాస్,స్వామి,స్వామి,స్వామి స్వామి,నాగరాజు,దేవి,రమేష్,ఎల్లం,రాజు ముదిరాజ్ సం ఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చేబర్తి ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**నూతన అధ్యక్షులుగా పోయిల కనకయ్య**

**మార్కుక్ : వాస్తవం**



మండల పరిధిలోని చేబర్తి గ్రామ ముదిరాజ్ సంఘానికి నూతన కార్యవర్గాన్ని గ్రామ ముదిరాజ్ పెద్దలు, యువ కుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ అభి వృద్ధి,సామాజిక ఐక్యత, యువత ప్రోత్సాహం లక్ష్యంగా కొత్త సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోయిల కనకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తోట బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దేశమైన రమేష్, కార్యదర్శిగా కొంతం కనకయ్య, సంయుక్త కార్యదర్శిగా గుర్రాల స్వామి,సలహాదారులుగా భీమరి వరదరాజును ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు.ఈ సందర్భం గా అధ్యక్షుడు పోయిల కనకయ్య మాట్లాడుతూ ముదిరా జ్ సంఘ ఐక్యతే తమ బలం అని, ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. యువతకు ఉపాధి, విద్యా రంగాల్లో అవగాహన కల్పిం చడం, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం, సంఘ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం తమ ప్రాధాన్య తలుగా ఉంటాయని తెలిపారు.సంఘ పెద్దలు మాట్లా డుతూ కొత్త కార్యవర్గం నాయకత్వంలో ముదిరాజ్ సం ఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ముదిరాజ్ సం ఘం అధ్యక్షులు తోట సాయిలు,నాయకులు మల్లేశం, న ర్సింలు,టి సత్యం,పి ఆంజనేయులు,మల్లేశం, ఆంజనే యులు,సత్యనారాయణ,సత్యనారాయణ,టీ ఆంజనేయు లు,యువకులు పాల్గొన్నారు.






# డిగ్రీ విద్యార్థుల క్షేత్ర సందర్శన



**వాస్తవం : హుస్నాబాద్**

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధ వారం వరంగల్ లోని పుణ్యక్షేత్రాలను,చారిత్రక కట్టడా లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. చరిత్ర,రాజనీతి శా స్త్ర విద్యార్థులు ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయినటువంటి వేయి స్తంభాల గుడి,భద్రకాళి గుడి,కాకతీయులకాలం నాటి మెట్ల బావి,కుష్మహల్,వరంగల్ కోటను సంద ర్శించారు.ఈ సందర్శనలో హిస్టరీ,పొలిటికల్ సైన్స్ విభాగాల నుండి డాక్టర్ ఇ.అనిత,జి.విజయ సం యుక్తంగా నిర్వహించారు.ఈ క్షేత్ర పర్యటనలో విద్యా ర్థులు పూర్వీకులు మనకు అందించిన ఘన వారసత్వ సంపదను,ఘనమైన చరిత్రను స్వయంగా తెలిసికొన్నా రని,గైడ్ చేసిన అధ్యాపకులను అడిగి తమ సందేహాల ను నివృత్తి చేసికొన్నారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ గిరి బిక్షపతి తెలిపారు.ఈ క్షేత్ర పర్యటన విజయవ తం చేసిన అధ్యాపకులను,విద్యార్థులను ఈ సందర్భం గా అభినందించారు.

**ఎయిడ్స్,టీబీ నియంత్రణపై**

# కళాజాతతో అవగాహన



**వాస్తవం : దౌల్తాబాద్**

దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో బుధవారం ఎయిడ్స్, టిబి వ్యాధుల నివారణపై నేష నల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో స్పంద న కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శ నతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి,టిబి వ్యాధి వచ్చే అవకాశాలు ఆటపాటలతో విశ దీకరించి నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలు వివరించా రు.ఎయిడ్స్ పై అవగాహన ఉండాలని సుఖ వ్యాధులు ఉన్నవాళ్లు సురక్ష కేంద్రాలకు వెళ్లాలని,హెచ్ఐవి సోకి న గర్భిణీలు పి పి టి సి సెంటర్కు వెళ్లాలని సూచిం చారు.ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వారి పట్ల వివక్ష చూపవద్దని తెలిపారు. టీబీ సోకిన ప్రతి వ్యక్తి ప్రభుత్వ దావకానకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స ర్పంచ్ అనురాధ రమేష్, ఉపసర్పంచ్ బాలకృష్ణ, మెడ క్ స్నోస్ స్వచ్ఛంద సంస్థ డిఆర్పి సుస్మిత, సూపర్వైజర్ జ్యోతి,సిఎల్ డబ్ల్యూ పి మమత,కళాకారులు భుజం గ,దాసు,కృష్ణ,నిర్మల,ఆశ వర్కర్ బాలమణి, అంగన్వా డీ టీచర్ సరోజ, తదితరులు పాల్గొన్నారు.




# దేవాదాయ భూమిలో వెంచర్ ఏర్పాటు

**తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**

**వాస్తవం : మనోహరాబాద్**

మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని దేవాదాయ భూమిని కబ్జా చేసి వెంచర్ ఏర్పాటు చేసినట్లు వార్డు సభ్యురాలు ర్యాకాల నిర్మల కుమార్ గౌడ్ గ్రామస్తులతో కలిసి బుధవారం తహసిల్దార్ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు.మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న దేవాలయానికి చెందిన భూమి సర్వే నెంబర్ 12 3,128,187 లో గల మూడు ఎకరాల భూమిని ఎం ఎన్ ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ అక్రమంగా కబ్జా చేసి వెంచర్ ఏర్పాటు చేస్తుందని,వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా,తహసిల్దార్ సానుకూలంగా స్పందించి దేవాలయాలకు సంబంధించిన భూములను ఎంతటి వారైనా కబ్జాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు,నాయకులు బాలేష్,నరేందర్ గౌడ్,లక్ష్మణ్ యాదవ్,రవి,రాము,శ్రీనాథ్,తదితరులు పాల్గొన్నారు.



# చింత చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

**వాస్తవం : హుస్నాబాద్**

చింతకాయ రాలుస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి వ్యక్తి మృతి చెందిన ఘటన హుస్నాబాద్ మండలంలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని రాములపల్లి గ్రామ నివాసి అయిన కారంకంటి శంకరయ్య (54) చింతకాయ రాల్చడానికి రాములపల్లి గ్రామ శివారులోని చింత చెట్టు వద్దకు వరుసకు మామ అయిన రాజయ్య తో కలిసి వెళ్ళాడు. రాజయ్య ను కింద ఉండమని చెప్పి శంకరయ్య చింత చెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో చింతకాయ రాల్చుతుండగా ఒక్కసారిగా పట్టు తప్పి కాలుజారి క్రింద పడిపోయాడు.అయితే పైనుంచి కిందికి పడేటప్పుడు తల భాగం భూమికి తాకడంతో తీవ్ర గాయాలయ్యాయి.దీంతో చెవుల్లోంచి, ముక్కులోంచి రక్తస్రావం జరగగా వెంటనే రాజయ్య 108 అంబులెన్స్ కు సమాచారం అందించాడు. కొన ఊపిరితో ఉన్న శంకరయ్యను రాములపల్లి నుండి హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే చనిపోయినట్లు తెలిపారు. కాగా శంకరయ్యకు కుమారుడు నరేందర్,కూతుళ్లు స్వప్న,అంజలి ఉన్నారు.అయితే శంకరయ్య పేద కుటుంబానికి చెందిన వాడు అని స్థానికులు తెలపడం గమనార్హం. శంకరయ్య భార్య అయిన పూసవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా హోలీ సంబురాలు

**వాస్తవం : దౌల్తాబాద్**

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో వివిధ గ్రామాల్లో బుధవారం హెూలీ పండుగ సంబరాలను ఉత్సాహభరితంగా ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామంలో సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి తో పాటు గ్రామ యువకులు.చిన్నారులు రంగుల హోలీని ఆనందోత్సాహాలతో జరుపుకుని పండుగకు ప్రత్యేక వాతావరణాన్ని తీసుకొచ్చారు.ఉదయం నుంచే యువకులు, పిల్లలు రంగు రంగుల గులాల్‌లతో ఒకరిపై ఒకరు చల్లి, నీటి తుపాకులతో సరదాగా ఆటలాడుతూ సందడి చేశారు. చిన్నారుల నవ్వులు, కేరింతలు గ్రామాల్లో మార్మోగాయి. పండుగ సంబరాల్లో యువకులు.ప్రజలు పాల్గొని స్నేహభావాన్ని చాటుకున్నారు. చిన్న పెద్దలు కూడా ఈ వేడుకలో భాగస్వాములై పిల్లలను ప్రోత్సహించారు. సురక్షితంగా హోలీ జరుపుకోవాలని సూచనలు ఇస్తూ, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని అవగాహన కల్పించారు.హోలీ కన్నుల పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుక స్థానికులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సామరస్యానికి, స్నేహానికి ప్రతీకగా భావించే హోలీ పండుగను గ్రామాల్లో యువకులు.మండల ప్రజలు ఎంతో సంతోషంగా శాంతియుతంగా జరుపుకోవడం జరుపుకున్నారు.రాయపోల్ మండల కేంద్రంలో హోలీ పండుగ సంబరాలను మండల కేంద్రమైన రాయపోల్ బుధవారం ఘనంగా జరుపుకున్నారు.గ్రామంలోని యువకులు.విద్యార్థులు ప్రజాప్రతినిధులు. ప్రజలు హోలీ పండుగ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద హోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ ఆటలు ఆడి వివిధ రంగులను చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయవంతంగా జరుపుకున్నారు. కాగా రాయపోల్.తొ పాటు ఆయా గ్రామాల్లో రెండవ రోజు కూడా ప్రజలు.యువకులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన



**శంకరపట్నం : వాస్తవం**

శంకరపట్నం మండలం కాచాపూర్ రైతు వేదికలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి వార్డు సభ్యులకు సైబర్ మోసాల గురించి వివరించారు. "సైబర్ జాగ్రత్త దివస్" కార్యక్రమంలో భాగంగా హోటల్ బుకింగ్, హాలిడే ప్యాకేజీ మోసాలు, సెల్ టవర్ మోసాలు, ప్రభుత్వ ప్రాజెక్ట్ పేరుతో జరిగే మోసాలు, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, సైబర్ స్టాకింగ్ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ప్రజలు అపరిచిత కాల్స్, సందేశాలు, లింకులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏదైనా సైబర్ మోసం లేదా అనుమానాస్పద ఘటన గమనించిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

**విద్యుత్ లైన్ మెనులు**

# లోకానికి వెలుగుల శ్రామికులు

**ఏ డి ఈ ఎర్రోజు రమేష్**



**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో జరిగిన లైను మెన్ దినోత్స కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏడీఈ ఎర్రోజు రమేష్ మాట్లాడుతూ ప్రపంచానికి వెలుగులు పంచేందుకు నిరంతరం శ్రమించే నిజమైన శ్రామికుడు విద్యుత్ శాఖ లైన్ మెన్ అని రామగుండం ఏడిఈ ఎర్రోజు రమేష్ కొనియాడారు.అనంతరం మండల పరిధిలోని లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు, ఆర్టిజన్లు,స్పాట్ బిల్లర్లను ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యుత్ శాఖ లైన్మెన్ అధికారులు మాట్లాడుతూ?విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తామని సిబ్బందితో లైన్ మెన్ దివస్ లో ప్రతిజ్ఞ చేయించారు.?విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో లైన్ మెనుల పాత్ర వెలకట్టలేనిదని అధికారులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ మానాల ప్రసాద్, సబ్ ఇంజనీర్ రాజ్ కుమార్, వివిధ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# ప్రభుత్వ పాఠశాలకు ఆట వస్తువుల వితరణ

### ప్రారంభించిన సర్పంచ్

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు ఆడుకునేందుకు స్థానిక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఆకుల గంగనర్సయ్య ఊయలతో పాటు జారుడు బల్ల లను విరాళంగా అందజేయగా స్థానిక సర్పంచ్ దూది మనీషా శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతి రావు మాట్లడుతూ..చిన్నారుల కొరకు వీటిని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని,పాఠశాల అవసరాలు తీర్చడంలో ఉపాధ్యాయులు కూడా తమ వంతు సహకారం అందిస్తారనడానికి నిదర్శనం ఈ ఊయలలు అని అన్నారు. అనంతరం దాత ఆకుల గంగనర్సయ్య, బదిలీపై చందుర్తి పాఠశాలకు వెళ్లిన గుర్రం బాలకిషన్ లను సర్పంచ్,



చందుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి, ఉప సర్పంచ్,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు షకీరా ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో చందుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరెడ్డి, స్థానిక ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్,ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి,వార్డు సభ్యులు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బండ శంకర్, కీర్తి, ఉన్నత పాఠశాల ఉపాద్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని వినతి

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్లా జిల్లాలో సిరిసిల్లా,వేములవాడ పట్టణాలకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లుఏర్పాటు చేయాలి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితేకి బుధవారం బీసీ జాతీయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు వినతి పత్రం సమర్పించారు.రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రం అయిన సిరిసిల్లా మరియు పుణ్యక్షేత్రం అయిన వేములవాడ పట్టణాలలో రోజురోజుకు వాహన రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ని కోరారు.ప్రస్తుతం సిరిసిల్లా,వేములవాడ పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, పాఠశాలలు,కళాశాలలు,మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాల వద్ద వాహనాల రద్దీ అధికమవుతోందని మ్యాకల పర్శరాములు పేర్కొన్నారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రం అయిన వేములవాడలో పండుగలు, ప్రత్యేక దినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక విభా



గం అవసరం ఉందని వివరించారు.అందువల్ల ప్రజల భద్రత, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సిరిసిల్లా మరియు వేములవాడ పట్టణాలలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని జిల్లా పోలీస్ శాఖను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు నాగారం కొమురవ్వ పాల్గొన్నారు.మహిళలు, విద్యార్థులు,వృద్ధులు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ నిర్ణయం ఎంతో అవసరమని,ప్రజల ప్రయోజనార్థం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## కుల బహిష్కరణ బాధ్యునిపై కేసు నమోదు




వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన మారు శశిపాల్ రెడ్డి, యొక్క కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసి, మానసికంగా వేధింపులకు గురిచేసిన సంఘ అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల జె రమేష్ తెలిపారు. వివరాల ప్రకారం ఫిర్యాదుదారుడైన మారు శశిపాల్ రెడ్డికి 2020 సంవత్సరంలో రామారావు పల్లి గ్రామానికి చెందిన అలేఖ్య తో వివాహం కాగా,వారి మధ్యలో మనస్పర్ధలు కారణంగా పలుమార్లు పంచాయతీ నిర్వహించగా అట్టి పంచాయతీ గాను సంఘ అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్ రెండు లక్షల దదవత్తు తీసుకోగా,అట్టి పంచాయతీ పరిష్కారం కానందున ఫిర్యాదుని భార్య వారు గౌరవ కోర్ట్ ను సంప్రదించగా,పిర్యాది దారుడు దదవత్ రెండు లక్షలు ఇవ్వమని సంఘ అధ్యక్షుని అడగగా, సంఘ అధ్యక్షుడు అయినటువంటి పోతుగంటి శ్రీనివాస్ డబ్బులు ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో అని చెప్పి సంఘం నుండి బహిష్కరించినట్లు తెలిపినాడని ఫిబ్రవరి 27 గ్రామానికి చెందిన ఫిర్యాది దారుని సంఘ సభ్యుడి కుమారుని ఎంగేజ్మెంట్ కి పిలిచినందుగాను వారికి రూ. 5000వేల రూపాయలు జరిమానా విధించినట్లు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్ ఐ ఇరమేష్ తెలిపారు.






# డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

### 12.6 గ్రాముల డ్రగ్ స్వాధీనం

వాస్తవం : శేరిలింగంపల్లి

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత యండియం ఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామని మియాపూర్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిన్న మధ్యాహ్నం (మార్చి 3వ) తేదీ విశ్వంభర కాలనీ పార్క్ సమీపంలో ఒక వోక్స్ వ్యాగన్ కారులో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మియాపూర్ పోలీస్,మాదాపూర్ ఎస్ఓటీ బృందంమధ్యాహ్నం 2.50 గంటల సమయంలో అక్కడికి చేరుకుని సదరు వాహనాన్ని తనిఖీ చేశారు.పోలీసులను గమనించి నిందితులు పారిపోయే ప్రయత్నం చేయగా, వారిని చేజ్ చేసి చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నామన్నారు.వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా,కార్ డ్యాష్ బోర్డ్‌లోని జిప్‌లాక్ కవర్‌లో తెల్లటి క్రిస్టలైన్ పదార్థం లభ్యమైందన్నారు.డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది 12.6 గ్రాముల యం డి యం ఏగా నిర్ధారణ అయిందని తెలిపారు. నిందితులు బేరి హనుమంతు (27), భూమని మహేష్ (26), కాసం ఆదర్శ్ (28)లను అరెస్ట్ చేసి విచారించగా, వారు బెంగళూరు నుంచి ఈ డ్రగ్స్ ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక లాభాలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. నిందితుల నుంచి డ్రగ్స్‌తో పాటు, ఒక వోక్స్ వ్యాగన్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ?ప్రస్తుతం నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, ఈ డ్రగ్ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కుకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం. సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించామన్నారు.డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను



నాశనం చేస్తోందన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగం గురించి మీకు ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.


జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన

**అనంతరం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా తోటకూర వజ్రేష్ యాదవ్‌కి లేఖ**

**కాంగ్రెస్ మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి.**

**లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ మాదిగలకు ఒక టికెట్ కూడా ఇవ్వకుండా అన్యాయం చేసింది**

**అధిష్టానాన్ని ఒప్పించి మాదిగలకు రాజ్యసభ వచ్చేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదే**

**ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు కేశపాగ రాంచందర్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ**

మేడిపల్లి : వాస్తవం



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ మాదిగలకు ఒక స్థానం ఇవ్వాలని , గత లోక్ సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు చేసిన అన్యాయం చేయడం జరిగింది .కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్‌లో రాజకీయ ప్రాతినిధ్య లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ నుండి పార్లమెంట్ లో ఒసిలకు, బీసీలకు, ఎస్టీలకు అలాగే ఎస్సీలలో మాలలకు ప్రాతినిధ్యం ఉందని అన్నారు .కానీ ప్రాతినిధ్యం లేని కులం మాదిగలు మాత్రమే అని అన్నారు. ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న రెడ్డి,బీసీ సామాజిక వర్గానికి ఇచ్చే బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో మాదిగలకు ఏకకాలంలో రాజ్యసభలోను,లోక్ సభ లోను ప్రాతినిధ్యం ఉందని అన్నారు. లోక్ సభలో మంద జగన్నాథం,సిరిసిల్ల రాజయ్య మరియు రాజ్యసభలో నంది ఎల్లయ్య మాదిగ సామాజిక వర్గం నుండి అన్నారు.అలాగే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏకకాలంలో టీడీపీలో తెలంగాణ నుండి ఇద్దరు మాదిగలు లోక్ సభ లో ఉన్నారు.అందులో ఒకరు మంద జగన్నాథం మరొకరు సుగుణ కుమారి.అదే సమయంలో టీడీపీ నుండి మరొకరు రాజ్యసభలో మాదిగ సామాజిక వర్గం నుండి ఆకారపు సుదర్శన్ ఉన్నారు.కానీ రేవంత్ రెడ్డి కాలంలో మాదిగలు లోక్ సభలో,రాజ్యసభలోను ఒక్కరు కూడా లేకుండా పోయారని అన్నారు.రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడులతో పోల్చుకుంటే మాదిగలకు సరైన ప్రాతినిధ్యం,గుర్తింపు ఇవ్వడంలో రేవంత్ రెడ్డి చాలా వెనుకబడి ఉన్నాడని స్పష్టం చేశారు.మాదిగ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉన్నాడని అనుకోవాలని మాదిగలకు గొప్పలు చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగ జాతిపై సవతి ప్రేమను చూపుతున్నాడని అన్నారు.మొన్న 5 శాసనమండలి స్థానాలు భర్తీ అయితే అందులో ఒకటి కూడా మాదిగలకు ఇవ్వలేదు అని అన్నారు.కనుక ఇప్పుడు చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం వచ్చిందని అన్నారు.ప్రస్తుతం భర్తీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించే విధంగా అధిష్టానాన్ని ఒప్పించి న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదనే ఉందని అన్నారు.రాజ్యసభలో రెడ్డిలకు ప్రాతినిధ్యం ఉన్న తర్వాత కూడా మళ్లీ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని చూడడం రెడ్ల పాలన నియంతృత్వనికి పరాకాష్టగా మారుతుందని అన్నారు. రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు న్యాయం జరిగే వరకు మంద కృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు వసరమనుకుంటే ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళనలు చేపడతామని అన్నారు.అనంతరం మంద కృష్ణ మాదిగ రాహుల్ గాంధీకి రాసిన బహిరంగ లేఖను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమామంలో మేడిపల్లి మండల అధ్యక్షులు బండారి సాయి మాదిగ ,బోడుప్పల్ సర్కిల్ నాయకులు మైసగాళ్ళ శివ,జిల్లా సీనియర్ నాయకులూ కోరపాక అంజి,ఏనూతుల నగేష్ మాదిగ రసమళ్ల యాదగిరి,సిల్వేరు శ్రీనివాస్,మహిళా అధ్యక్షురాలు సలోమి,పంగ రమేష్,మల్లేష్ ఉపేందర్ ,అంజనేయులు,చిన్న,అజయ్,రమేష్,యాకన్నా పాల్గొన్నారు

---

**హోళీ పండగ,శివ కళ్యాణం పురస్కరించుకుని**

# శివపార్వతులకు చీరల పంపిణీ

**1779 వ రోజుగా దాతల సహకారంతో పేదలకు అన్నదానం**

**ఐ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వాస్తవం : వేములవాడ**



మై వేములవాడ చారిటబుల్ ట్రస్టూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1779వ రోజుగా బుధవారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్,రాజన్న ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు దాతలు అందించిన సహకారంతో అన్నదాన కార్యక్రమం అనంతరం హోళీ పండగ శివకళ్యాణం పురస్కరించుకుని దాతలు అందించిన చీరలు శివపార్వతులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అన్నదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు- స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ-సాంబశివు దంపతులు, దేవరాజు- ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్ చంద్ర దంప తులు,శిరీష- సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు.మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు,ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని,92469 39388 నంబర్ కు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ గొంగళ్ల రవికుమార్ ,వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్ సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

---

**నేర రహిత సమాజం**

# ప్రతి పౌరుడి బాధ్యత

**కనువిప్పు కార్యక్రమంలో అక్కన్నపేట ఎస్ ఐ. ప్రశాంత్**



**వాస్తవం : హుస్నాబాద్**

నేర రహిత సమాజం ప్రతి పౌరుడి బాధ్యత అని అక్కన్నపేట ఎస్ ఐ శాతరాజు ప్రశాంత్ అన్నారు. ప్రజల్లో చైతన్యం నింపడమే లక్ష్యంగా నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తా వద్ద 'కనువిప్పు' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్ స్పెక్టర్ ప్రశాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలు, సైబర్ మోసాలు మరియు ఇతర సామాజిక అంశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారానే నేర రహిత సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.


జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190




### శ్రీ కృష్ణా నగర్‌లో కుంగి,

# కూలటానికి సిద్ధమైన నాలా స్లాబ్



వాస్తవం : జూబ్లీహిల్స్

కాంటాక్ట్ వచ్చింది.జిహెచ్ఎంసి అధికారులు కాంట్రాక్టర్కి కాంటాక్ట్‌కి సంబంధించిన పత్రాలు అందించారు. ఇంకేముంది కాంట్రాక్టర్ తనదైన శైలిలో నాలా స్లాబ్ నిర్మించారు.అంతవరకు ఓకే.ఇప్పుడు కాంట్రాక్టర్ గురించి ఎందుకు చెబుతున్నాను అని అనుకుంటున్నారా.హైదరాబాద్ నగరంలోని జిహెచ్ఎంసి పరిధిలో కొంతమంది కాంట్రాక్టర్ల నిర్వాకం వల్ల( నాణ్యతతో కూడిన కాంటాక్ట్ పనులు చేపకపోవడం వల్ల ) నాలా స్లాబులు కాంట్రాక్టర్ కి మరో సారి తన పని చేయటానికి అదే కాంట్రాక్టర్ కి( కొత్తవాళ్ళకి )ఇవ్వడానికి కుంగుతున్నాయి. విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం నూతనంగా ఏర్పడిన శ్రీ కృష్ణ నగర్ (డివిజన్ )లో కమిటీ హాల్ రోడ్ లో పూర్ణ టిఫిన్ సెంటర్ వద్ద నాలా స్లాబ్ కుంగి ( ఎప్పుడైనా కూలవచ్చు అనే సం కేతాన్ని ఇస్తూ )కూలటానికి ప్రమాదకరంగా మారింది. వరద కాలువపై జిహెచ్ఎంసి అధికారులు నిర్మించిన స్లాబులు తరచుగా విరిగిపోతున్నాయి. రద్దీప్రాంతమైన ఈ రోడ్డులో భారీ వాహనాలు ఈ నాలా శ్లాబుపై వెళ్లడం వలన నాలా స్లాబులు కుంగి, కూలడానికి సిద్ధంగా ఉంది. జిహెచ్ఎంసి అధికారులకు ఈ విష యం తెలిసి నాలా స్లాబ్ చుట్టూ రైలింగ్ ఏర్పాటు చే శారు. వారం రోజుల కిందట ఏర్పాటు చేసిన రైలింగ్ ఉంది కానీ జిహెచ్ఎంసి అధికారులు వచ్చి ఈ నాలా స్లాబ్ గురించి అధికారులు ఎలాంటి పనులు చేపట్టలే దని ప్రమాదకరంగా మారిన నాలా స్లాబ్‌ను తొలగిం చి శాశ్వత ప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని స్థానికు లు కోరుతున్నారు. ప్రమాదం జరిగి ఆ ప్రమాదంవార్త ల్లోకి ఎక్కిన తర్వాత అధికారులు మేల్కొంటారా, లేక ముందే ప్రమాదాన్ని గుర్తించి నిర్మాణ పనులను పూర్తి చేస్తారా అని కృష్ణ నగర్ వాసులు పూర్ణా టిఫిన్ సెం టర్ దగ్గర చర్చించుకోవడం మా జూబ్లీహిల్స్ వాస్తవం రిపోర్టర్‌కి వినపడింది.

#### అడవి జంతువుల నివారణకు

# విద్యుత్ రైతు బలి



వాస్తవం : లక్ష్మణ చందా

లక్ష్మణ మండలంలోని నర్సాపూర్ డబ్ల్యు గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పంటను కాపాడుకునేందుకు పొలం చుట్టూ ఏర్పాటుచేసిన విద్యుత్ తీగ తగిలి రైతు మృతి చెందిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామానికి చెందిన కయితీ రవీందర్ రెడ్డి( 48) తండ్రి రాజా రామ్ తన మొక్క జొన్న పంటను అడవి జంతువుల నుండి రక్షించేందుకు పొలం చుట్టూ బైండింగ్ వైరు కరెంటు కనెక్షన్ ఏర్పాటు చేసుకున్నాడు రోజు వారిలా తన పొలం వద్దకు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు అదే కరెంటు తీగ అతని కాళ్ళకు తగిలింది దీంతో విద్యుత్ షాక్కు గురైన రవీందర్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుని భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రావణి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది

# భారత జాతీయ మహిళా సమైక్య ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సోదరీమణులకు భారత జాతీయ మహిళా సమైక్య ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు**

**మేడిపల్లి : వాస్తవం**

బోడుప్పల్ సర్కిల్ 10వ, డివిజన్ మేడిపల్లి, భగత్ సింగ్ నగర్ కాలనీలో భారత జాతీయ మహిళా సమైక్య 115 వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలుకు మేడిపల్లి మండల కార్యదర్శి సిహెచ్ మాధవి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ హాజరు కావడం జరిగినది. భారత జాతీయ మహిళా సమైక్య జండా ఆవిష్కరణ జిల్లా అధ్యక్షురాలు ఎగరవేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళల హక్కులను కాలరాస్తోందని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు హైమావతి తీవ్రంగా ధ్వజమెత్తారు.మహిళలకు నాణ్యమైన విద్యను, వైద్యాన్ని కేంద్రం దూరం చేస్తోందని ఆమె విమర్శించారు. రానున్న కేంద్ర బడ్జెట్లో వైద్యం, విద్యా రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలకు అండగా నిలిచే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసిందని, బడ్జెట్లో నిధులను భారీగా తగ్గించిందని ఆరోపించారు. కేవలం నగరాల పేర్లను మార్చినంత మాత్రాన మోడీ 'విశ్వగురువు' కాలేరని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి, రక్షణతో కూడిన నాణ్యమైన జీవనాన్ని అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు గిరిజ, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల బి కే ఎం యు మండల కార్యదర్శి కే మహాలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దండు రమేష్,మహిళా



సమైక్య నాయకురాల్లో పి ఆండాలు,సరిత,రాజమ్మ మేకల లక్ష్మి,నరసమ్మ,రమాతార,భారతి,సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి,సోమరాజు భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వంటేరు ప్రతాప్ రెడ్డి

**రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక**

**మతసామరస్యానికి ఇఫ్తార్ విందులు వేదిక**

**పతి వర్గం సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం**

వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగాపూర్ మస్జిద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు.ఉపవాస దీక్ష, ప్రార్థన, దానం, సహనం వంటి విలువలను ఆచరణలో చూపించే మాసమే రంజాన్ అని పేర్కొన్నారు. మతసామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలిచే ఇఫ్తార్ విందులో ఆత్మీయంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మతాలు, వర్గాల ప్రజలు ఐక్యంగా జీవిస్తున్నారని, ఈ ఐక్యతను మరింత బలోపేతం చేయడం అందరి బాధ్యత అని చెప్పారు. మతపరమైన కార్యక్రమాలు పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రతి వర్గం సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. రంజాన్ మాసం శాంతి, సౌభ్రాతృత్వం, సుభిక్షం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు,కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, కప్ప మమతా పోచయ్య,కాముని మురళి,మామిడి శ్రీధర్, మన్నె రూపా వెంకటేష్,కోట బాబు,కొలిచేలిమి కరుణాకర్ భవాని,కనకసేన,రొట్టెల శ్రీను, మాజీ వైస్ చైర్మన్ జాకీయోదీన్, మాజీ కౌన్సిలర్ గుంటుకు రాజు, బలమ



ని శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు స్వామి చారి, మాజీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఖాజా విరాసత్ అలీ, సీనియర్ నాయకుడు హైదర్ పటేల్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ స్వామి, సంగాపూర్ వార్డు అధ్యక్షుడు వాజిద్, సదర్ చాంద్ పాషా, మోసిన్, అల్తాఫ్, మాజీ జడ్పీటీసీ బొల్లారం ఎల్లయ్య పాల్గొన్నారు.

# కార్పొరేటర్‌కు ఘన సన్మానం

భాస్కర్ నాయక్‌కు
కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో
ఘన సన్మానం

వాస్తవం : ధర్మారం



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం రోజున కరీంనగర్ కిసాన్ నగర్ 28 వ డివిజన్ కార్పొరేటర్ భాస్కర్ నాయక్ ఆహ్వానించారు. కార్యక్రమానికి వచ్చిన కార్పొరేటర్ భాస్కర్ నాయక్ మొదట భారత రత్న రాజంగా నిర్మాత ప్రపంచ మేధావి అయిన బాబా సాహెబ్ అంబేద్కర్‌కి పూల మాల వేసి సన్మాన కార్యక్రమంలో పాల్గొనారు.తను ధర్మారం మండల లోని బంజారుపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్ కార్పొరేటర్ కావడం మాకు గర్వకారణం.తను గత 30 సంవత్సరాల నుండి చురుకుగా ఉత్సాహంగా ధర్మారం మండల ప్రజలకు పేదలకు అందరికి అందుబాటులో ఉంటూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేశారు.తను శ్రమించి ఉన్నత స్థానానికి చేరుకునందున మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ స్నానం చేయడం జరిగింది.తను ఒక లక్షణ చేరుకోవడానికి నిరంతరం శేమించే వ్యక్తి.తను ఇంకా ఉన్నత పదవులు చేరుకొని ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలి అని కోరుకున్నారు.కార్పొరేటర్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ నాకు సన్మానించిన సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నేను ఎప్పుడైన ప్రజలకు అందుబాటులో ఉంటానని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారు కమర్ఖాన్పేట్ సర్పంచ్ మహేష్,నర్సింగాపూర్ సర్పంచ్ కొమురయ్య,పేర్కపల్లె సర్పంచ్ గొల్ల కృష్ణ, కమర్ఖాన్పేట్ కె తండా సర్పంచ్ వాగ్య నాయక్, ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ తిరుపతి,మాజీ ఎంపీటీసీ బద్దం అజయపాల్ రెడ్డి,కుమార్ నాయక్, బెక్కం అంజయ్య, కుంటల నర్సయ్య, కెపి శేఖర్, బుట్టి సాగర్(సంతోష్), ఆటో యూనియన్ అధ్యక్షులు మందపల్లి శివరాజ్,మాజీ ఎంపీటీసీ ఎస్సి ఎస్టి మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యం లో కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ కోర్టులో ఘనంగా హోలీ వేడుకలు

పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జీలు ప్రవీణ్, జ్యోతిర్మయి
ఉత్సాహంగా పాల్గొన్న న్యాయవాదులు

వాస్తవం : వేములవాడ



వేములవాడ కోర్టు ప్రాంగణంలో హోలీ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య బుధవారం ఘనంగా జరిగాయి. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు రంగులతో ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు ప్రవీణ్, జ్యోతిర్మయి పాల్గొని అందరితో కలసి హోలీ సంబరాల్లో భాగమయ్యారు.పరస్పర స్నేహభావం,సౌహార్దాన్ని ప్రతిబింబించేలా వేడుకలు కొనసాగాయి. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. కోర్టు వాతావరణం రంగులతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఎజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్,పురుషోత్తం,పర్లపెల్లి అంజయ్య,గుండ రవి,కిషోర్ రావు,నక్క దివాకర్,అనిల్ కుమార్, జనార్ధన్,మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, సుజాత,అన్నపూర్ణ,పడగెల మమత,బూర సరిత, అన్నపూర్ణ,స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఆరోగ్య శిబిరం

వడదెబ్బపై అవగాహన




వాస్తవం:కాటారం

కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఓఆర్ఎస్ ద్రావణం వినియోగం,పరిసరాల పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ గీత, జిల్లా ఎపిడెమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు,గ్రామ సర్పంచ్ అరుణ,గ్రామ కార్యదర్శి జోష్న,హెల్త్ అసిస్టెంట్లు సమ్మయ్య,నాగరాణి,ఆశా కార్యకర్తలు అరుణ, పార్వతి, సరితతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

లాడ్జిలో ఘటనతో కలకలం

వాస్తవం : వేములవాడ:



వేములవాడ పట్టణంలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం తీవ్ర కలకలం రేపింది. పట్టణంలోని జాతర గ్రౌండ్ ప్రాంతంలో, గోశాల సమీపంలో ఉన్న సిద్ధార్థ కాంప్లెక్స్ రెండవ అంతస్తులోని ఓ ప్రైవేట్ లాడ్జిలో ఈ సంఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం,వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన ముఖ్య మోహన్ (32) లాడ్జి గదిలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు గుర్తించారు. లాడ్జి నిర్వాహకురాలి తెలిపిన వివరాల ప్రకారం, మోహన్‌తో పాటు సుమారు 20 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని యువతి, ఓ వృద్ధుడు కూడా లాడ్జికి వచ్చినట్లు సమాచారం.మృతదేహాన్ని గమనించిన లాడ్జి నిర్వాహకురాలు వెంటనే స్థానికులకు, అనంతరం పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ ఘటన హత్యనా? లేక ఇతర కారణాల వల్ల జరిగిందా? అన్న అంశంపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు పట్టణ సీఐ వీరప్రసాద్ వెల్లడించారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని చెప్పారు.ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది పట్టణ సీఐ తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ రామ్మోహన్ పాటు బ్లూ కోర్టు కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఈఆర్ సీ చైర్మన్‌కు స్వాగతం పలికిన

# కలెక్టర్,ఎస్పీ

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో తెలంగాణ ఈఆర్ సీ బుధవారం నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరైన తెలంగాణ ఈ ఆర్ సీ చైర్మెన్ డాక్టర్ జస్టిస్ డీ నాగార్జున,కె రఘు,ఈ ఆర్ సీ టెక్నికల్ విభాగం సభ్యుడు,సీ హెచ్ శ్రీనివాస్ రావు,ఈ ఆర్ సీ ఫైనాన్స్ విభాగం సభ్యులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసారు.ఈ కార్యక్రమంలో సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం, అశిరెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయ భద్రతా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు “రోడ్డు భద్రత నియమాలు – ప్రమాదాల నివారణ” పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎన్ రజిత మాట్లాడుతూ..ట్రాఫిక్ సంకేతాలను పాటించడం,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు., వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వాడవద్దన్నారు. జీబ్రా క్రాసింగ్ దగ్గర రోడ్డు దాటడం వంటి ప్రాథమిక నియమాలు పాటించాలి.ప్రతి ఒక్కరు వాహనాలు నడుపుతున్నప్పుడు ఈ ట్రాఫిక్ తెలుసుకొని బాధ్యతగా రోడ్డు ప్రయాణం చేస్తే భద్రంగా గమ్యాన్ని చేరుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్, అర్చిత, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలకు పూజలు



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా వస్తున్న నీటిని మేలకుంట చెరువులోకి, తద్వారా పెద్దచెరువులోకి వచ్చేవిధంగా అక్కడ ఉన్న రైతులతో బుధవారం నీటిని విడుదల చేసిన సందర్భంగా సర్పంచ్ జిన్న అనూష – అనిల్ కుమార్ పాలకవర్గ సభ్యులు,రైతులతో కలిసి గోదావరి జలాలకు పూజలు చేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ అనూష మాట్లాడుతూ ....ప్రతీ సంవత్సరం యేసంగి పొలాలు అధిక మొత్తంలో ఎండిపోగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని,రైతులు, అధికారుల సహకారంతో నీళ్ళు వచ్చే విధంగా చేయడం జరిగిందని అన్నారు. ఈ జలాలు రైతుల పొలాలు ఎండిపోకుండా కాపుడుకోని ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలియజేస్తూ.. రైతుల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తామని తెలుపగా రైతులందరు సర్పంచ్ అనూష అనిల్ కుమార్ ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాసంపెల్లిశ్రీనివాస్, వార్డు సభ్యులు జాగిరి ఆనందం, మోకెనపెల్లి బాలరాజు,జాగిరి లక్ష్మీ శంకర్,చిద్రవేణి నరేష్, జిన్నా సమత అర్జున్,రేగుల పద్మ పరిశరాములు,రైతులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా రెండు బైకులు ఢీ



### ముగ్గురికి తీవ్ర గాయాలు

వాస్తవం : దౌల్తాబాద్

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం కొత్తపల్లి స్టేజి సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.మిర్ దొడ్డి మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన గంగోల్ల కుంటయ్య,వీణ ఖాజా బైక్ పైన గజ్వేల్‌కి వెళున్న క్రమంలో ఎదురుగా వస్తున్న రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జప్ప శ్రీకాంత్ రాయపోల్ వస్తున్న క్రమంలో రెండు బైకులు ఢీకొన్నాయి. వెంటనే అక్కడ స్థానికులు 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వగా దౌల్తాబాద్ 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషన్ భాను ప్రకాష్, పైలట్ డి నర్సింలు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ గజ్వేల్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

### యూత్ కాంగ్రెస్ నేత న్యాత నవీన్ తండ్రి విగ్రహాన్ని

# ఆవిష్కరించిన ఆది శ్రీనివాస్



వాస్తవం : చందుర్తి

వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాత నవీన్ తండ్రి,దివంగత న్యాత రాజయ్య స్మారకార్థం చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహావాన్ని బుధవారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ....రాజయ్య సమాజంలో ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తి అని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తనయుడు న్యాత నవీన్ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు,బండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.తమ నాయకుని తండ్రి విగ్రహావిష్కరణ కావడంతో యూత్ కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చారు.

### పోచయ్య మృతికి

# వంటేరు ప్రతాప్ రెడ్డి సంతాపం



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ మండలంలోని సింగాటం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్,ప్రసాద్‌ల తండ్రి పూదూరి వంజరి పోచయ్య మృతి చెందారు. ఆయన మృతి పట్ల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోచయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, గజ్వేల్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ స్వప్న సురేష్, తాటికొండ మధుసూదన్ రెడ్డి, బొగ్గుల సురేష్, గొడుగు స్వామి, మల్లేశం, శ్రీనివాస్, ఆందోలు కిష్టారెడ్డి, నర్సింలు, లింగాగౌడ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం

**రైతుబంధును విడుదల చేయాలి**
**మల్లన్న సాగర్ 12 ప్యాకేజీ ద్వారా**

**సాగు నీరు అందించి**
**కాలువల మరమ్మతు చేపట్టాలి**

**ముస్తాబాద్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**వాస్తవం : ముస్తాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీల అమలు లో పూర్తిగా విఫలం చెందిందని బిజెపి మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి విమర్శించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్‌కు బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు పంటలకు ఇవ్వవలసిన రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్లన్న సాగర్ 12వ ప్యాకేజీ ద్వారా కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని పెండింగ్లో ఉన్న కాలువలు మరమ్మతు చేయించాలని కోరారు. స్థానికంగా ఉన్న చెరువులు, లింగం కుంటకు కెనాల్ ద్వారా సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవిందర్ ,ఉపసర్పంచ్ దగ్గు భవిత-నవీన్,శక్తి కేంద్ర ఇంచార్జులు మెంగని మహేందర్,వెంకటేష్, మహేష్,మండల ఉపాధ్యక్షులు మహేష్,రమేష్ పాల్గొన్నారు.

# పాఠశాలలో జీఎంఆర్ ఫౌండేషన్ మోటివేషన్ క్లాస్



**మర్కుక్,వాస్తవం :**

మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా మోటివేషన్ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నాయకులు నవనీత, శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు సమయ నిర్వహణ, లక్ష్య నిర్దేశం, ఒత్తిడి నియంత్రణ వంటి అంశాలపై పలు సూచనలు అందించారు. క్రమశిక్షణతో చదివితే విజయాన్ని సాధించడం సులభమని వారు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా సామగ్రిని మండల విద్యాధికారి వెంకట్రాములతో కలిసి జీఎంఆర్ ఫౌండేషన్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.కె లతిప్ సైదా ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా లైన్ మేన్ దివాస్

**వాస్తవం : మరిపెడ**



లైన్మేన్ దివాస్‌ను పురస్కరించుకొని మరిపెడ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని మరిపెడ,ఎల్లంపేట, చిన్న గూడూరు మరియు నరసింహులపేట సెక్షన్లలో దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలో పని చేస్తున్న కటర్స్ నుంచి ఫోర్ మెన్ వరకు వివిధ హోదాల్లో పని చేస్తున్న ప్రతీ ఒక్క సిబ్బందిని ఘనంగా ఏడిఈ ఎం శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. విద్యుత్ శాఖలో పని చేసి ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు. విద్యుత్ శాఖలో గాలి వర్షం వరదల్లో రేయింబవళ్ళు పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందజేస్తూ నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్న సిబ్బంది కి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజన్ విద్యుత్ శాఖ ఏడిఇ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు. భద్రతా సూత్రాలను పాటిస్తూ వినియోగ దారులకు అందుబాటులో వుంటూ మెరుగైన సేవలను అంద చేయాలిసిందిగా కోరారు. కార్యక్రమం లో ఆయా సెక్షన్ విద్యుత్ శాఖ ఏఇలు ఎ పావని, ఎండీ. రూబీన, ఆర్. పాండు మరియు ఎండీ. జహూర్ పాషా స్థానిక విద్యుత్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ భవాని బాలకిషన్**



**మార్కుక్, మార్చి 4 (వాస్తవం):**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని పాములపర్తి గ్రామ సర్పంచ్ భవాని బాలకిషన్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు కొనమైన రజిత సదుల్లా, దేగల రజిత నవీన్‌ల గృహ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని అన్నారు. లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్, కార్యదర్శి ప్రవీణ్, వార్డు సభ్యులు రాజు, దేగల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో కూల్చిన చోటే అంబేడ్కర్ గద్దె పునర్నిర్మాణం

**- అర్ధరాత్రి కూల్చివేతపై గ్రామస్తుల ఆగ్రహం**
**- పోలీసు బలగాల మధ్య గద్దె పునర్నిర్మాణం**
**- డీబీఎఫ్ నేత పి. శంకర్ అరెస్టు యత్నం విఫలం**
**- ఉద్రిక్తత నడుమ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి**

**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**



వర్గల్ మండలం నాచారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను ఆర్అండ్‌బీ అధికారులు, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి కూల్చివేయడంతో ఉద్రిక్తతకు దారితీసింది. సమాచారం అందుకున్న గ్రామస్తులు బుధవారం ఉదయం సంఘటనస్థలానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ ఆధ్వర్యంలో గ్రామ స్తులు పోలీసు బలగాల మధ్య కూల్చిన చోటే గద్దెను పునర్నిర్మించారు. నిర్మాణాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా గ్రామస్తులు, మహిళలు ప్రతిఘటించారు. ఈ సందర్భంగా పోలీసులు పి. శంకర్‌ను అరెస్టు చేయడానికి యత్నించగా మహిళలు అడ్డుకోవడంతో పోలీసులు వెనుదిరిగారు. గద్దె నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘటన స్థలానికి గజ్వేల్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు పెద్దఎత్తున చేరుకున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అదనపు పోలీసు బలగాలు మోహరించారు. ఈ సందర్భంగా పి. శంకర్ మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రత్యేక అనుమతులు అవసరం లేదన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల సాకుతో గద్దె కూల్చివేయడం తగదన్నారు. అర్ధరాత్రి దొంగల్లా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గద్దె కూల్చివేతలో సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని కోరారు. దళితులపై నమోదైన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సంఘటనపై సమాచారం అందుకున్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అడిషనల్ పోలీస్ కమిషనర్ ఘటన స్థలానికి చేరుకుని సంఘ నాయకులతో చర్చలు జరిపారు. విగ్రహ ఏర్పాటు విషయంలో అనుమతులు తీసుకోవాలని సూచించగా, అంబేద్కర్ విగ్రహాలకు అనుమతుల అవసరంపై నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. చివరికి ఉద్రిక్త పరిస్థితి సద్దుమణిగింది. ఈ కార్యక్ర మంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏ గొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాద గిరి, దళిత సంఘాల నాయకులు, గ్రామ అంబేద్కర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# అవమానాన్ని భరించలేక సహా కూలీపై దాడి

**తలకు గాయంతో**
**కోమాలో కార్మికుడు**
**నిందితుడికి రిమాండ్**

**వాస్తవం, దౌల్తాబాద్ మార్చి 4:** బిల్డింగ్ నిర్మాణ పనుల వద్ద సహ కూలీపై దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. బుధవారం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో నిందితుడు అమృత్ లాల్ వివరాలు వెల్లడించి మాట్లాడారు. దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో బిల్డింగ్ నిర్మాణ పనుల వద్ద జరిగిన గొడవలో ఒక కార్మికుడు సహ కార్మిక కూలీపై పార తో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమై అతడు కోమాలోకి వెళ్లిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది.గ్రామంలో బిల్డింగ్ కాంట్రాక్టర్ మల్లెల కృప వద్ద ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కోర్నాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమృత్ లాల్ అనే వ్యక్తులు లేబర్‌గా పనిచేస్తున్నారు. కొంతకాలంగా కోర్నాల్, అమృత్ లాల్‌ను ఆట పట్టించేవాడు. ఆదివారం సాయంత్రం సమయంలో కోర్నాల్, అమృత్ లాల్ ముఖానికి సిమెంట్ రాయడం, అంగి పట్టుకుని లాగడం వంటి చర్యలకు పాల్పడినట్లు సహ కార్మికులు తెలిపారు. ఈ ఘటనను అవమానకరంగా భావించిన అమృత్ లాల్ కోపోద్రిక్తుడై అక్కడే ఉన్న పారతో, కోర్నాల్ తలపై గట్టిగా కొట్టడంతో దాడిలో కోర్నాల్ తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో కుప్పకూలిపోయాడు. వెంటనే సహచరులు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం కోర్నాల్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అతడు కోమాలోకి వెళ్లినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రిలో అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితుడు అమృత్ లాల్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన కార్మికుల మధ్య చిన్నచిన్న వివాదాలు ఎలా తీవ్ర పరిణామాలకు దారితీస్తాయో మరోసారి గుర్తుచేసిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# కాలువ ఆగే ప్రసక్తే లేదు

**రైతుల కన్నీళ్లు తుడిచే బాధ్యత నాది**
**నేరుగా నీటిపారుదల శాఖ మంత్రి**
**ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ కాల్**
**సిరిసిల్ల రైతులకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భరోసా**

**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా: తంగళ్లపల్లి మండల కేంద్రంలో పెద్దలింగాపూర్ గ్రామంతో పాటు 12 గ్రామాల రైతుల సాగునీటి కల ఏళ్ల తరబడి అసంపూర్తిగానే మిగిలిపోయింది. కాళేశ్వరం ప్యాకేజీ 11/6లో భాగంగా జరుగుతున్న కాలువ పనులు, కేవలం ఒక్క కిలోమీటర్నర మేర ఆగిపోవడంతో పదిహేను గ్రామాల అన్నదాతల ఆశలు అడియాశలయ్యాయి. ఎండిపోతున్న పొలాలను చూసి, కన్నీరు మున్నీరవుతున్న రైతుల గొంతుకగా నిలిచేందుకు టీఆర్పీ పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్వయంగా రంగంలోకి దిగారు. పెద్దలింగాపూర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన మల్లన్న, నిలిచిపోయిన కాలువ పనులను పరిశీలించారు. అలాగే కాలువ పనులు పూర్తి చేయాలని 12 గ్రామాల రైతులు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని నేడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఏళ్ల తలబడి ఎదుర్కొంటున్న సమస్యలను మల్లన్న విన్నవించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్నదాతల కన్నీళ్లకు వెల కట్టలేం. కేవలం ఒక్క కిలోమీటర్నర పనులు ఆపి, 12 గ్రామాల రైతులను ఇబ్బంది పెట్టడం శోచనీయం అన్నారు. ఈ కాలువను పూర్తి చేయించి, రైతులకు నీరందించే బాధ్యత నేను తీసుకుంటు న్నాను" అని ఘంటాపథంగా చెప్పారు. వెంటనే నీటపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రిన్సిపల్ సెక్రటరీ కి ఫోన్ కాల్ చేసి రైతుల సమస్యను వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే అధికారులతో మాట్లాడి కాలువ పనులు పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనుల్లో జాప్యం చేస్తూ రైతుల సాగునీటి హక్కును కాలరాస్తే సహించేది లేదని అధికారులను ఫోన్ లో హెచ్చరించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యపై మల్లన్న స్పందించిన తీరు పట్ల పెద్దలింగాపూర్ చుట్టు పక్కల 12 గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. మాట ఇవ్వడమే కాదు, మడమ తిప్పకుండా పనులు పూర్తి చేయిస్తా అని మల్లన్న ఇచ్చిన భరోసాతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. మరి కొద్ది రోజుల్లోనే ఈ ఒక్క కిలోమీటర్నర కాలువ పనులు పూర్తై 12 గ్రామాలకు చెందిన దాదాపు 10వేల ఎకరాల పొలాలు సస్యశ్యామలం అవుతాయని అంతా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్, వుమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, గీస మధు యాదవ్, జిల్లా అధ్యక్షులు మల్లేశం, నాయకులు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బిక్షపతితో పాటు జిల్లా నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామాల రైతులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



## మున్సిపల్ ప్రాపర్టీ టాక్స్ చెల్లింపులో
# ఐదు శాతం రాయితీ

**మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**వాస్తవం : అందోల్:** మున్సిపల్ ప్రాపర్టీ టాక్స్ చెల్లింపులో ప్రభుత్వం ఐదు శాతం రాయితీ ఇస్తుందని ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఇప్పటివరకు బకాయి ఉన్న మొండిపద్దుల నుండి ప్రభుత్వం 5% రాయితీ కల్పిస్తుందని అది వచ్చే నెల ఏప్రిల్ మాసంవరకు ఉంటుందని ఈ అవకాశం లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. 25, 26 సంవత్సరానికి గాను పాపర్టీ టాక్స్‌లను లబ్ధిదారులు తొందరగా కట్టుకోవాలని ఆయన తెలిపారు. పెండిం గుబకాయిలను కూడా ఏప్రిల్ మాసంలోపు కట్టుకోవాలని ఆయన సూచించారు.



## నేరెళ్ల బాధితులకు న్యాయం జరక్క పోతే
# హైదరాబాద్ వేదికగా ధర్నా

**ఎంఎల్సీ తీన్మార్ మల్లన్న**

**వాస్తవం : తంగళ్ళపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో నేరెళ్ల ఘటన బాధితులను కలిసి మాట్లాడిన ఎమ్ఎల్సీ తీన్మార్ మల్లన్న. ప్రతిపక్షంలో అండగా ఉన్నోళ్లు అధికారం వచ్చాక మర్చిపోయారా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మల్లన్న. టీఆర్పీ నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరగకపోతే హైదరాబాద్ వేదికగా ధర్నాకు సిద్ధమంటూ వెల్లడించారు.



జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# చేబర్తి ముదిరాజ్ సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

**నూతన అధ్యక్షులుగా పోయిల కనకయ్య**

**మార్కుక్, మార్చి 4 (వాస్తవం)**



మండల పరిధిలోని చేబర్తి గ్రామ ముదిరాజ్ సంఘానికి నూతన కార్య వర్గాన్ని గ్రామ ముదిరాజ్ పెద్దలు, యు వకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, సామాజిక ఐక్యత, యువత ప్రోత్సాహం లక్ష్యంగా కొత్త సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోయిల కనకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తోట బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దేశమైన రమేష్, కార్యదర్శిగా కొంతం కనకయ్య, సంయుక్త కార్యదర్శిగా గుర్రాల స్వామి, సలహాదారులుగా భీమరి వరదరాజును ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పోయిల కనకయ్య మాట్లాడుతూ ముది రాజ్ సంఘ ఐక్యతే తమ బలం అని, ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. యువతకు ఉపాధి, విద్యా రంగాల్లో అవగాహన కల్పించడం, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం, సంఘ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం తమ ప్రాధాన్యతలుగా ఉంటాయని తెలిపారు. సంఘ పెద్దలు మాట్లాడుతూ కొత్త కార్యవర్గం నాయకత్వంలో ముదిరాజ్ సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తోట సాయిలు, నాయకులు మల్లేశం, నర్సింలు, టి సత్యం, పి ఆంజనేయులు, మల్లేశం, ఆంజనేయులు, సత్యనారాయణ, సత్యనారాయణ, టీ ఆంజనేయులు పాల్గొన్నారు.

# యధావిధి స్థానంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నెలకొల్పాలి

**- సిమెంట్ పిల్లర్ తొలగింపుపై ఆగ్రహం**

**- కేసుల ఉపసంహరణకు ప్రజాసంఘాల డిమాండ్**



**వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :**

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గ్రామంలో డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని యధావిధి స్థానంలోనే ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన సిమెంట్ పిల్లర్‌ను అర్ధరాత్రి తొలగించడం తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ సంఘం నాయకులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. యధాస్థానంలో విగ్రహాన్ని పునఃస్థాపించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్, దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి, అల్మాల స్టూడెంట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారు దేవేందర్, మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి అభినవ అంబేద్కర్ సంఘం ప్రతినిధి బహిరం శివకుమార్, టిఆర్పి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగరావు, బీసీ సంఘం జిల్లా నాయకుడు బాకీ స్వామి, దళిత సంఘాల ఐకాస జిల్లా కార్యదర్శి నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వెంకట్, స్వామి, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే ధ్యేయం

**సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్**

**వాస్తవం :రామగుండం రూరల్:**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామం గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులను సర్పం చ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మగ్గిడి స్వరూప -శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నానని తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగానే ఊర్లో ఉన్న భక్తులు అభయ ఆంజనేయ స్వామి దేవుడికి దర్శించుకోవడానికి దారికి భక్తులు ఇబ్బంది పడకుండ ఆంజనేయస్వామి గుడి నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, రాబోయే కాలంలో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మండలంలోని గొప్ప గ్రామంగా చెప్పుకునే విధంగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రామానికి సిసి రోడ్డు ఇప్పించినటువంటి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మగ్గిడి స్వరూప శ్రీనివాస్, ఉప సర్పంచ్ యాదండ్ల సుమన్, నాయకులు మాజీ ఎంపీపీ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉరిమెట్ల రాజలింగం ,పంచాయతీ కార్యదర్శి ఎస్ కమల ,వార్డ్ సభ్యులు మగ్గిడి రమ్య-రమేష్, బూరుగు రాజశేఖర్, వడుకపురం తిరుపతి ,జూల విజయ్ ,లంక మదునయ్య, కరోబర్ విద్యాకర్, పితాంబరు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైవర్ రాకపోవడంతో ట్రాక్టర్ నడిపిన ఉప సర్పంచ్




**దౌల్తాబాద్, మార్చి 4:** దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో రోజు వారి పారిశుద్ధ్య కార్యక్రమం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించేందుకు ఉప సర్పంచ్ గడ్డం నాగరాజు చొరవ చూపారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ అనివార్య కారణాలతో హాజరుకాలేకపోవడంతో చెత్త సేకరణ పనులు నిలిచిపోకుండా ఉండేందుకు ఆయన స్వయంగా ట్రాక్టర్ నడిపి చెత్తను స్వీకరించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఇళ్ల వద్ద నుంచి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు.

# సమిష్టి కృషితో జాతరను విజయవంతం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ కృష్ణ రెడ్డి**

**వాస్తవం : అందోల్**



జోగినాదుని జాతరను ప్రజలందరూ సమిష్టి కృషితో విజయవంతం చేయాలని అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి ఏడు మార్చ్ ఏప్రిల్ మాసంలో జరిగే జోగిపేట జోగినాధుని జాతర ఉత్సవాల సందర్భంగా ఉత్సవాల కమిటీ బుధవారం నాడు జోగిపేట జోగినాథ్ ఆలయంలో సమావేశం అయింది ఇందులో ఆయన మాట్లాడుతూ జోగినాధుని జాతరకు దశాబ్దాల చరిత్ర ఉందని ప్రతి ఏడు మాదిరిగానే ఈసారి కూడా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. జాతరలో వృధా ఖర్చులకు వెళ్లకుండా జాతర జరుపుకోవాలని సూచించారు. మరో రెండు రోజుల్లో నూతనకమిటీ ఏర్పాటు చేసుకొని పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కౌన్సిలర్‌లు అనిల్ కుమార్, రాజశేఖర్, నాని, గంగ సురేష్ అల్లే శ్రీకాంత్, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్,గూడెం నాగరాజు, గ్రామ పెద్దలు సురేందర్ గౌడ్, డాకూరి శివశంకర్ ప్రేమ్ కుమార్, ఆకుల నాగయ్య, అంబటి రాములు, పిట్ల లక్ష్మణ్, కొత్త శీను, యాదగిరి ఉత్సవ కమిటీ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# జాతీయ రాజకీయంలోకి నితీష్?

బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయా..? తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువు దీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు.

## సీఎం పదవికి రాజీనామా?



- బిహార్ రాజకీయాల్లో కీలక మలుపు?
- రాజ్యసభకు సీఎం నితీష్‌కుమార్?
- నేడు నామినేషన్ దాఖలు?
- రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం

బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయా..? తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు.ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరఫున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు.రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమృద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో బిహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజ కీయాల్లోకి అడుగుపెట్టాలనుకోవడం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది.

# గర్భాశయ క్యాన్సర్‌పై 'టీకా' అస్త్రం

**14 ఏళ్ల బాలికలకు ఉచితంగా..**

**వైద్యారోగ్యశాఖ మార్గదర్శకాలు**

**హైదరాబాద్, మార్చి 4 :** మహిళల ప్రాణాలను హరిస్తున్న గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ క్యాన్సర్‌కు ప్రధాన కారకమైన హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వైరస్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున టీకా పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో హెచ్‌పీవీ టీకాలను మార్చి 8న అధికారికంగా పంపిణీని చేయనున్నారు. ఈ మేరకు బుధవారం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీతా సత్యనారాయణ జిల్లాల వైద్యాధికారులకు స్పష్టమైన ఆదేశాలతో పాటు వ్యాక్సినేషన్ ప్రక్రియకు సంబంధించి సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో రెండు దశల్లో అమలు చేయనున్నారు. మొదటి దశను ఈ నెల 8 నుంచి ప్రారంభించి 3నెలల పాటు (90 రోజులు) 'క్యాంపెయిన్ మోడ్' లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఆ తర్వాత దీనిని సాధారణ వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో విలీనం చేస్తారు. అప్పటి నుంచి ప్రతి బుధవారం, శనివారం ఆస్పత్రుల్లో ఈ టీకా అందుబాటులో ఉంటుంది. తొలి 30 రోజుల పాటు వైద్యవిద్య సంచాలకుల పరిధిలోని బోధనా స్పత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు(సీహెచ్‌సీ), ఏరియా ఆస్పత్రులో టీకాలు వేస్తారు. ఆ తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వీటిని అందిస్తారు. 14 ఏళ్లు నిండిన బాలికలకు 'గార్డాసిల్ 4' వ్యాక్సిన్‌ను సింగిల్ డోస్‌గా ఎడమ చేతికి ఇస్తారు. అనంతరం, ఎడమ చేతి చూపుడు వేలికి ఇంకు గుర్తు పెట్టి, ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. టీకా పొందాలనుకునే వారు 'యూ-విన్' పోర్టల్ ద్వారా లేదా నేరుగా ఆస్పత్రికి వెళ్లి రిజ్రిరేస్టషన్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం వంటివి వెంట తీసుకెళ్లాలి. వ్యాక్సినేషన్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులకు కమిషనర్ స్పష్టమైన ఆదేశాలిచ్చా రు. బాలికలకు టీకా వేయాలంటే తల్లిదండ్రుల లేదా సంరక్షకుల లిఖిత పూర్వక అనుమతి తప్పనిసరి చేశారు. ఖాళీ కడుపుతో టీకా తీసుకోకూడదని అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాతే రావాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. టీకా వేసిన తర్వాత అరగంట పాటు ఆస్పత్రిలో ఉండాలని సూచించారు. హెచ్‌పీవీ టీకాపై ఎలాంటి అపోహలు వద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2006 నుంచి ఇది వాడుకలో ఉందని, గర్భాశయ క్యాన్సర్ నివారణలో ఇది 93 శాతం సమర్థంగా పనిచేస్తుందని అధికారులు వెల్లడించారు.




జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

